జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
ఆదివారం 22,ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు : 7

## ఎన్నికలు సజావుగా సాగేందుకు అధికారులు సహకరించాలి

**- పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ**



**పరకాల, ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి.**
పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి డాక్టర్ నారాయణ, పరకాల ఏసీపి సతీష్ బాబు ఆధ్వర్యంలో వరంగల్ – ఖమ్మం – నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సమయత

వివరాలు 2లో..

# ప్రశ్నించే గొంతునే గెలిపించండి..



**- సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి..**
**- వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎంపీ డి కె.అరుణ**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి.**

ప్రశ్నించే గొంతుకను గెలిపించండి అని ఎంపీ డీకే అరుణ కోరారు. వరంగల్ – ఖమ్మం – నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎంపీ డి కె. అరుణ హన్మకొండలో పార్టీ అభ్యర్థి సరోత్తం రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు సాదర స్వాగతం పలికిన పార్టీ జిల్లా అధ్యక్షులు సంతోష్ రెడ్డి, మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి,

వివరాలు 2లో..

## మహా శివరాత్రి, రంజాన్ పండుగ ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

**- బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**
**- వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాట్లపై సమీక్ష**
**- వేసవిలో నీటి సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**



2

## మూడు దశాబ్దాలుగా విద్యారంగంలో దూసుకుపోతున్న గుడ్ మార్నింగ్ స్కూల్




2

## ఎన్నికలు సజావుగా సాగేందుకు అధికారులు సహకరించాలి

సమావేశం శనివారం పరకాల ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికలలో ప్రతి ఒక్క అధికారి ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డివిజన్ తాసిల్దార్లు, ఎంపీడీఓలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు దశాబ్దాలుగా విద్యారంగంలో దూసుకుపోతున్న గుడ్ మార్నింగ్ స్కూల్ కరస్పాండెంట్ యం యం శశి







**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గత 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన గుడ్ మార్నింగ్ గ్రామర్ హై స్కూల్ విద్యారంగంలో దూసుకుపోతుంది ఈ ప్రాంతంలో పేద ప్రజలకు నాణ్యమైన విద్యను అందించడంలో ముందు వరుసలో నిలబడుతున్న క్రమంగా స్కూలు స్థాపించి 30 సంవత్సరాలు గడుస్తున్న తరుణంలో గుడ్ మార్నింగ్ గ్రామర్ హై స్కూల్ యాజమాన్యం విద్యార్థులతో కల్చరల్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహించారు. ఈ ప్రాంతంలో ఇంగ్లీష్ మీడియం స్కూలు ప్రారంభించి పేదలకు నాణ్యమైన విద్యతోపాటు ఈ స్కూల్లో చదివిన విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిగమించారని ఆయన అన్నారు. పేర్కొన్నారు. ఈ ఈ సందర్భంగా గుడ్ మార్నింగ్ గ్రామర్ హై స్కూల్ కరస్పాండెంట్ శశి మాట్లాడుతూ కేవలం ఈ ప్రాంత ప్రజలకు విద్యార్థులకు మెరుగైన ఇంగ్లీష్ విద్యను అందించడమే ధ్యేయంగా మా పాఠశాల ముందు వరసుల ఉందని ఈ ప్రాంతంలో నాణ్యమైన విద్యను అందించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి :** స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండలం, మైలారం గ్రామానికి చెందిన,కాంగ్రెస్ నాయకులు జక్కుల సారంగం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పింఛీ,కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం అంధిచిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల నాయకులు:-గబ్బట బాబు,ఉల్లంగుల నర్సయ్య,మందాటి సుదర్శన్ రేడ్డి,చిర్ర మల్లయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్, తాజా మాజీ సర్పంచ్ లేతకుల సుమతి యాదవ రెడ్డి,తుమ్మ భూపాల్ రెడ్డి, ఈదులకంటి మహిపాల్ రెడ్డి,పగిడిపల్లి భీమారెడ్డి, తాళ్ల మైబు రెడ్డి,సతీష్,చిర్ర రాములు, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతునే గెలిపించండి...



ఇతర జిల్లా ముఖ్య నేతలు జిల్లా పార్టీ కార్యాలయంలో ఎంపీ. డికె.అరుణ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ సర్కారు పనితీరుపై డికె.అరుణ సెటైర్లు వేశారు. నారాయణపేట లో నిన్నటీ సిఎం వ్యాఖ్యలకు హన్మకొండలో డికె.అరుణ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.రేవంత్ పాలనకు.. మోడీ పాలనకు నక్కకు.. నాగలోకానికి ఉన్నంత తేడా ఉన్నది అని పేర్కొన్నారు.

**ప్రశ్నించే గొంతుకు ప్రాధాన్యత ఇవ్వండి.**

రాష్ట్రంలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ మూడు స్థానాల్లోనూ బీజేపీ అభ్యర్థులు గెలుస్తారన్న నమ్మకం ఉన్నది.ముఖ్యంగా వరంగల్ - ఖమ్మం - నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి సరోతం రెడ్డి గెలుపు ఖాయం అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయింది అందుకే కనీసం అభ్యర్థులకు కూడా పోటీలో పెట్టలేదు. ఇక్కడే కాదు దేశ వ్యాప్తంగా ఇక్కడ కాంగ్రెస్ పాలనకు ప్రజలకు అనుకూలంగా లేరు.హర్యానా , మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మొన్నటి ఢిల్లీలోని భంగపాటు తప్పలేదు.వరంగల్ జిల్లాలో 317 జీవో ప్రకారం చాలా మందికి న్యాయం జరగలేదు. ముఖ్యంగా 2003 డీఎస్సీ లో ఎంపికైన వారిలో ఎక్కువ మంది స్కూల్ అసిస్టెంట్ లు వరంగల్ లోనే ఉన్నారు. వారందరికీ ఓ పి ఎస్ జీవో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వీళ్ళు అమలు చేయడం లేదని విమర్శించారు.మరి ఇంకెందుకు కాంగ్రెస్ పార్టీని ఉపాధ్యాయులు నమ్మాలి. ఇప్పటికయినా టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు, మేధావులు ఆలోచించి ఓటు వెయ్యాలని, ఉపాధ్యాయుల సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న నాయకుడు సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ఆదర్శ పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాల సమస్యలు పరిష్కరించాలి

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 22( ప్రజాజ్యోతి )**



రఘునాథపల్లి మండల కేంద్రంలో వెల్ది గ్రామంలో ఉన్న ఆదర్శ పాఠశాలలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాపురం మహేందర్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లవ కుమార్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు వెల్ది ఆదర్శ పాఠశాలలో ఉన్నటువంటి వాటర్ ప్యూరిఫై చెడిపోయి రెండు సంవత్సరాలు కావస్తున్న ఉన్నతాధికారులు పట్టించుకోవడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారని మండిపడ్డారు ఎండలు మండిపడుతున్న విద్యార్థులకు త్రాగునీరు లేక అల్లాడుతున్నారని అన్నారు తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని అదేవిధంగా స్థానికంగా ఉన్న బాలికల హాస్టల్ లో అనేకమైన సమస్యలతో విద్యార్థులు సతమతం చెందుతున్నారని అన్నారు బాలికలకు పౌష్టిక ఆహారం అందించే విధంగా చూడాలని అన్నారు విద్యార్థులకు మధ్యాహ్నభోజనం తినడానికి డైనింగ్ హాల్ లేక పిల్లలు ఎండలో కూర్చొని తినవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు పాలకవర్గం చొరవ తీసుకొని తక్షణమే డైనింగ్ హాల్ మంజూరు చేయాలని అన్నారు పై సమస్యలన్నీ పరిష్కరించని యెడల స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాసకర్ల మనీత్ రాజ్, అఖిల,కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి, రంజాన్ పండుగ ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** మహా శివరాత్రి, రంజాన్ పండుగల ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మహా శివరాత్రి రంజాన్ పండుగల నేపథ్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో నిర్వహించిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా బల్దియా పరిధి వరంగల్ నగర పరిధి లో 30 ఆలయాలు హన్మకొండ పరిధిలో 45 ఆలయాల్లో ఎలక్ట్రికల్ విభాగ అధికారులు లైటింగ్ ఏర్పాట్లు, శానిటేషన్ అధికారులు ఆలయ ఆవరణలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు డస్ట్ బిన్ ల ఏర్పాటు ఉండాలని భక్తుల సౌకర్యార్థం మంచి నీటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. అంతే కాకుండా ఆలయ పరిసరాలలో ఫాగింగ్ చేయించాలని, రంజాన్ ఉపవాస దీక్షలు మార్చి 2 నుండి ఏప్రిల్ 2 వరకు కొనసాగే అవకాశం ఉన్నందున వరంగల్ పరిధిలో 55 మసీదుల్లో హన్మకొండ పరిధిలో 55 మసీదుల్లో ఎలక్ట్రికల్ విభాగం వారు సీరియల్ బల్బులతో అందంగా అలంకరించాలని జిల్లా కలెక్టర్ సూచించినట్లు తెలిపారు. వక్ఫ్ బోర్డు నుండి తగు ఏర్పాట్లు చేసేలా చూడాలని మసీదుల్లో శానిటేషన్ తో పాటు ఫాగింగ్ చేపట్టేలా చూడాలని షబ్ -ఏ- బరాత్ పండుగ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ అధికారులకు సూచించారు.

**వేసవి కాలం నేపథ్యంలో నీటిసరఫరా తీరుపై సమీక్షా....**

వేసవి కాలం నేపథ్యంలో బల్దియా వ్యాప్తంగా నీటి ఎద్దడి తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అన్నారు. నగర వ్యాప్తంగా ఉన్న ఫిల్టర్ బెడ్ లలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వడ్డేపల్లి కేయుసి ఫిల్టర్ బెడ్ ల యందు పంపు సెట్లు ఏర్పాటు చేయాలని నీటి సరఫరా తీరుపై వర్క్ ఇన్స్పెక్టర్ లు, ఏఈ లు క్షేత్ర స్థాయిలో రెగ్యులర్ గా పర్యవేక్షణ జరపాలని తక్షణ అవసరాలకోసం రోజు వారీ లేబర్ లను ఏర్పాటు చేసుకోవాలని నీటి సరఫరా జరుగుతున్న బావు ల్లో బ్లీచింగ్ పౌడర్ వేయాలని పనిచేయని బోర్ వెల్స్ చేతి పంపులకు వెంటనే మరమ్మత్తులకు చేయించాలని అన్నారు. నగర పరిధిలో నీటి సరఫరా జరగని ప్రాంతాల్లో 24 వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని నగరంలో 85% ప్రాంతాల్లో రోజువారీ నీటి సరఫరా 15% ప్రాంతాల్లో రోజు విడిచి రోజు నీటి సరఫరా జరగాలని నీటి సరఫరాకు సంబంధించి చిన్న చిన్న మరమత్తులు ఉంటే పూర్తి చేసి నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలని అన్నారు. ఎస్ ఈ సంబంధిత అధికారులతో నీటి సరఫరా తీరుపై రోజు సమీక్షించాలని వేసవి కాలం నేపథ్యంలో నగర అవసరాలకు సరిపడే నీటి నిల్వలు ధర్మసాగర్ లో అందుబాటులో ఉన్నాయని నీటి సరఫరా లో ఏమైనా సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నెం: 9701999645, 7207908583 వాట్స్ ఆప్ నం:9701999676 లలో సంప్రదించాలని కమిషనర్ నగర వాసులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, బయాలజిస్ట్ మాధవరెడ్డి, ఎంహెచ్ఓ డా. రాజేష్, ఈ ఈ లు మహేందర్, శ్రీనివాస్, సంతోష్ బాబు, డి ఈ లు రంగారావు, రాజ్ కుమార్ ,రవి కిరణ్, సానిటరీ సూపర్వైజర్లు భాస్కర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష

**- అన్ని ఏర్పాట్లు చేశామన్న ప్రిన్సిపాల్ కిరణ్మయి**



**వాజేడు, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష ఆదివారం వాజేడు మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ వెంకటాపురం జూనియర్ కళాశాల నందు పరీక్షలు జరగనున్నాయి. ఐదవ తరగతి కామన్ ఎంట్రెన్స్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్ కిరణ్మయి తెలిపారు. ఇక్కడి కళాశాలలో 175 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని ఆమె తెలిపారు. విద్యార్థులు ఉదయం 10 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, 11 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని తెలిపారు. విద్యార్థులు తమవెంట హాల్ టికెట్ తో పాటు బ్లూ బాల్ పాయింట్ పెన్నులు, పరీక్ష ప్యాడ్ తప్పనిసరిగా తెచ్చుకోవాలన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం



**మహాముత్తారం, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
ఐటి పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ , కరీంనగర్, పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ అధినేత డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా బోర్లగూడెంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో డాక్టర్ వుట్కూరు నరేందర్ రెడ్డికి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి లింగమల్ల దుర్గయ్య, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లు, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ మోత్కూరు రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు నవరమ్ నాయక్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు నూకల రవి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాటి లచ్చయ్య గౌడ్, ఓలపు శంకరయ్య, సుదాటి సుగుణాకర్ రావు, బిలుగు తిరుపతి, యువజన కాంగ్రెస్ నాయకులు, మారుపాక రాజేంద్రప్రసాద్, గుండాల మహేందర్, తదితరులు పాల్గొన్నారు. 32

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత




**భీమదేవరపల్లి ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
ఇటీవల మృతి చెందిన వృద్ధుని కుటుంబానికి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కుల అనిల్ బియ్యం పంపిణీ చేశారు. శనివారం మండలం లోని ములకనూర్ గ్రామంలో ఇటీవల కొదురుపాక సమ్మయ్య గుండెపోటుతో మృతిచెందగా భీమదేవదేవరపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కుల అనిల్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి క్వింటా బియ్యం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పోగుల శ్రీకాంత్, చిటుకూరి అనిల్, నితిన్, పాల్గొన్నారు. 28

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి టాలెంట్ టెస్ట్

**- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలి**
**- పరకాల ఎస్ఐ శివ కృష్ణ**

**పరకాల, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని పరకాల ఎస్సై శివ కృష్ణ అన్నారు. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి టాలెంట్ పరీక్ష శనివారం రోజున పట్టణ కేంద్రంలోని శారద, లిటిల్ ఫ్లవర్, చైతన్య, ఎస్ఆర్, డిజి బాలాజీ పాఠశాలలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల ఎస్ఐ శివకృష్ణ హాజరై పరీక్ష పేపర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి తల్లి దండ్రులకు,ఊరికి గొప్ప పేరు తీసుకురావాలన్నారు. అలాగే సమాజ సేవలో కూడా ముందుండాల న్నారు. ఈ కార్యక్రమంలో శారద హై స్కూల్ చైర్మన్ సత్యం, ఎస్ ఆర్ డి జి ప్రిన్సిపల్ విజయ శ్రీ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్, బొచ్చు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యల పరిష్కారాల కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

**- ఈనెల 24 జరిగే కలెక్టరేట్ల ముట్టడి విజయవంతం చేయాలి**
**- టిడబ్ల్యుజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు పిట్టల మధుసూదన్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
జర్నలిస్టుల సమస్యల పరిష్కారాల కోసం పోరాటాలకు సిద్ధంకావాలని ఈనెల 24 జరిగే కలెక్టరేట్ల ముట్టడి విజయవంతం చేయాలని టిడబ్ల్యుజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు పిట్టల మధుసూదన్ పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరువచూపాల ని అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలో పిట్టల మధు సూదన్ మాట్లాడుతూ ఏళ్ళ తరబడి ప్రభుత్వానికి ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా పాత్రికేయులు పని చేస్తూ దారిద్ర్యరేఖకు దిగువన కుటుంబాలను వెల్లదీస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులదే కీలకపాత్ర అని అన్నారు. ఈ విధంగా ప్రజాసేవలో ఎందరో పాత్రికేయులు ఏళ్ళ తరబడి సేవలందిస్తూ ఆర్థిక ఇబ్బందులతో సతమౌతం అవుతున్నారని అన్నారు. సామాజికంగా నేడు రాజకీయ పార్టీలు, గుత్తేదారులు చెలాయిస్తున్న ఆధిపత్యంలో ఎందరో వర్కింగ్ జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. వయసు పైబడి అనారోగ్య సమస్యలతో సతమతం అవుతూ కాలం వెల్లదీస్తున్నా రని అన్నారు. అదేవిధంగా కుటుంబ సభ్యులకు కూడా ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటూ పరిష్కా రంకోసం ప్రభుత్వాల సాయంకోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో జర్నలిస్టులకు వ్యవస్థలో రక్షణ కరువైందని తెలిపారు. హెల్త్ కార్డులు,అక్రిడేషన్ కార్డులు వెంటనే అందించాలని,అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు కేటాయించాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని వర్తింపజేయాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకునివారణ కమిటీలు ఏర్పాటుచేస్తూ ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని,మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 24న జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## పట్టభద్రుల ఓట్ల కోసం యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
పట్టభద్రుల ఓట్ల కోసం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మండలంలో నీ ముస్తఫాపూర్, ధర్మారం,చంటయ్యపల్లి,కొత్తకొండ, గొల్లపల్లి గ్రామాల్లో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్,ఉమ్మడి జిల్లాలో నిరుద్యోగ ప్రతినిధిగా నిరుద్యోగ సమస్యలను పరిష్కరించే వ్యక్తిగా,మీ ప్రతినిధిగా నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పొన్నం ప్రభాకర్, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి అదేశాల మేరకు పట్టభద్రుల ఇంటి వద్దకు వెళ్లి ప్రజా ప్రభుత్వం చేపడుతున్నా అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మీ మొదటి ప్రాధాన్యత (1) ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి వేసి గెలిపించగలరని కోరడం జరిగింది..పోలింగ్ తేది: 27.02.2025 గురువారం రోజున అందరు తప్పకుండా ఓటు హక్కువినియోగించుకోవాలని తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల మాజీ అధ్యక్షుడు ఉసకోయల ప్రకాశ్,హుస్నాబాద్ అసెంబ్లీ మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జెల రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్, పిడిశెట్టి కనకయ్య,కొత్తకొండ గ్రామ అధ్యక్షుడు సిదమల్ల వెంకటేష్, డాక్టర్ ఎదులాపురం తిరుపతి ,సమ్మయ్య, కొత్తకొండ మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వొగలబోయిన రాజు గౌడ్ భీమదేవరపల్లి మండలం ఎన్ ఎస్ యు ఐ నాయకులు తాళ్ల అరవింద్ గౌడ్ , యువజన కాంగ్రెస్ నాయకులు నీలా సుబాష్, బొల్లవేన ప్రశాంత్ ,సిద్ధమల్ల అరవింద్,జోడుముంతల వేణు, కంచరి ప్రవీణ్ ,మహుమద్ తాహెర్,కాస రాజు అభిలాష్,చింత అరవింద్,గుల్లా అభిలాష్,గోపగోని హర్ష, తాళ్ల రామ్ చరణ్, మొహమ్మద్ సాజిద్, చింతా అరవిందు్వదారి చందు,వుడే రాజు,కొమ్మరాజుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు. 25

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**రాయపర్తి ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండలం, మైలారం గ్రామానికి చెందిన,కాంగ్రెస్ నాయకులు జక్కుల సారంగం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించీ, కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం అంధిచిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల నాయకులు:-గబ్బట బాబు,ఉల్లంగుల నర్సయ్య,మందాటి సుదర్శన్ రేడ్డి,చిర్ర మల్లయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్, తాజా మాజీ సర్పంచ్ లేతకుల సుమతి యాదవ రెడ్డి,తుమ్మ భూపాల్ రెడ్డి, ఈదులకంటి మహిపాల్ రెడ్డి,పగిడిపల్లి భీమారెడ్డి, తాళ్ల మైబు రెడ్డి,సతీష్,చిర్ర రాములు, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలి

**- స్టేట్ లెవెల్ మోటివేషన్ స్పీకర్ గాజుల సునీల్**






**గణపురం ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలని స్టేట్ లెవెల్ మోటివేషన్ స్పీకర్ గాజుల సునీల్ అన్నారు. శనివారం మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి ఆధ్వర్యం లోమండల కేంద్రంలోనిమోడల్ పాఠశాల పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు బోనాల రాజమౌగిలి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అమూల్యమైన అనుభవాలు, పరీక్షలు రాయబోయే విద్యార్థులకు మెలకువలు, సలహాలు,సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ ,రజిత,మంజుల ,రాజు,భరత్ తాళ్లపల్లి సదానందం లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు



**దామెర, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు పరకాల ఆర్డీవో నారాయణ తెలిపారు. శనివారం దామెర హై స్కూల్ నందు ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి మండల అధికారులకు పలు సూచనలు చేశారు. తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎమ్ఈవో రిషి కుమార్, ఎంపివో, అగ్రికల్చర్ ఆఫీసర్, గిర్దావర్, పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు. 26

## టిడిపి అధికారంలోకి రావడం ఖాయం



**మహాముత్తారం, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
మాఅధినేత చంద్రబాబు నాయుడుపై గాని తెలుగుదేశం పార్టీపైన గాని నిందలు వేస్తే ఊరుకునేది లేదని పెద్దపెల్లి పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అందే భాస్కరాచారి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిలు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై చేస్తున్న ఆరోపణలు తప్ప నిజాలు కావని తెలిపారు. తెలంగాణ సెంటిమెంటుతో పదేళ్లు అధికారాన్ని అనుభవించినప్పటికీ బీఆర్ఎస్ పార్టీ నేతల్లో అధికార దాహం తీరలేదన్నారు. తెలుగుదేశం పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు నీరాజనం పలుకుతున్నారని,రాబోయే రోజుల్లో అధికారాన్ని కైవసం చేసుకోవడం ఖాయమని ఆశాభావం వ్యక్తంచేశారు. మా అధినేత చంద్రబాబు నాయుడుపై గాని తెలుగుదేశం పార్టీపైన గాని నిందలు వేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## నితిన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి ,ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి):**
స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారంరాయపర్తి మండలం,కొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిర్ర ఉపేంద్ర చిర్ర వెంకన్న చిన్న కుమారుడు చిర్ర నితిన్, అకస్మాత్తుగా నిన్న ఉదయం మరణించగా, శనివారం వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించీ, కుటుంబ సభ్యులను పరామర్శించినమాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రేడ్డి,తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి మండల ముఖ్య నాయకులుగ్రామ పార్టీ అధ్యక్షులు గిరిగాని రాజు గ్రామ ముఖ్య నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్

**- ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ గౌరవసభ్యులు నరిశెట్టి ఆనంద్ రావ్**



**మంగపేట, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి ):**
ఏటూరునాగారం గ్రామం కు చెందిన పండగ సునీల్ అనే యువకుడు తాడ్వాయి సమీపలో బైక్ పైన వస్తుండగా లారీ డికొట్టగా తలకు తీవ్రగాయం అవటం తో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కు తరలించినరు. సునీల్ ఆర్థిక స్థోమత తెలుసుకున్న ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్ దాతల ద్వారా 47,000 రూపాయలు సేకరించిన్నారు. అట్టి రూపాయలు బ్లడ్ డోనర్స్ గౌరవసభ్యులు ఆనంద్ రావ్ వారి కుటుంబ సభ్యులకు అందించినారు. ఈ సందర్భంగా ఆనంద రావ్ మాట్లాడుతూ సునీల్ ఆరోగ్యం బాగుండాలని కోరుకున్నారు. అలాగే సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో బ్లడ్ డోనర్స్ సభ్యులు మహమ్మద్ మున్నా, ఎండీ సులేమాన్, సర్వ సాయి, ఎండీ రియాజ్, ప్రశాంత్, చాంద్, లకావత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
నగరంలోని ఉర్సు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం సెల్ఫ్ గవర్నమెంట్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని విధ్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉపాధ్యాయులుగా తయారై మిగితా విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల హెడ్మాస్టర్ నళిని మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడం మిగితా విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచడం ఒక బాధ్యతాయుత భావనలో వారు నిమగ్నమై పనిచేయ్యడం చాలా సంతోషంగా అనిపించింది. నేటి తరం యువత సాఫ్ట్వేర్ రంగాల్లో రాణించాలని ప్రయత్నిస్తున్నారే తప్ప ఉపాధ్యాయ వృత్తిలోకి రావడానికి వెనకడుగు వేస్తున్నారు. నిజానికి నేటి బాలలే రేపటి పౌరులు వారి భవిష్యత్తు తరగతి నాలుగు గోడల మధ్యే నిర్ణ యించబ డుతుంది . అలాంటి విద్యార్థుల భవిష్య త్తును తీర్చిదిద్దే ఉపాధ్యా య వృత్తిలోకి రావ డానికి యువత ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వం కూడా ఉపాధ్యాయ వృత్తి కళాశాలలను అభివృద్ధి చేయాలని మరియు రిటైర్డ్ అయిన ఉపాధ్యా యుల స్థానంలో వెంటనే నూతన ఉపాధ్యాయులను నియ మించుటకు ప్రతి సంవత్సరం డీఎస్సీ నిర్వహి ంచా లని ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేశారు. స్వయం పరిపా లన కార్యక్రమ ంలో హెడ్మాస్టర్ గా వనం స్పందన, ఎంఈఓ గా అఖిల్, ఉపాధ్యాయులుగా హాసిని, మహిన్ కౌసర్ ప్రసన్న కుమార్, అర్పియా నాజ్, వాహెదా, లక్ష్మి ప్రసన్న, సింధూజ, అంకుశ వాలి, అజ్మెరి మరియు సుశాంత్ మొదలగు విద్యార్థిని విధ్యార్థులు పాల్గొ న్నారు. ప్రధానోపాధ్యాయురాలు నళిని తో పాటు వెంకటేశ్వర్లు, కోమలత, చక్రపాణి, హైమావతి, మరియు గీత ఉపాధ్యాయిని పాల్గొన్నారు.

# 17 వ రోజుకు చేరిన పసరగొండ భూ బాధితుల నిరసన



**దామెర, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా దామెర మండలం పసరగొండ గ్రామంలో భూ బాధితుల నిరసన 17 వ రోజుకు చేరింది శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ ముందు న్యాయం కోసం పోరాటం చేస్తున్నారు. శనివారం నాటికీ వీరి నిరసన 17వ రోజుకు చేరింది. ఇన్ని రోజులు క్రషర్ ముందు నిరసన తెలుపుతున్న ఇటు అధికారులు, అటు రాజకీయ నాయకులు బాధిత లకు న్యాయం చేయడానికి ముందుకు రావడం లేదంటూ కురుమ సంఘం నాయకులు ఆరోపిస్తు న్నారు. బీరన్న కురుమ సంఘానికి చెందిన 75 ఎకరాల 26 గుంటల భూమిని స్టోన్ క్రషర్ వారికీ విక్రయించారు. పూర్తి స్థాయిలో కొనుగోలు డబ్బులు చెల్లించకపోవడంతో భూ బాధితులు నిరసనకు దిగారు. అధికారులు, నాయకులు చొరవ చూపి తమకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. పసరుగొండ శివారులోని వెంకటేశ్వర స్టోన్ క్రషర్ యాజమాన్యం తీరుతో అక్కడ భూ బాధితులు గత 17 రోజులుగా నిరసన తెలుపుతున్నా రు. తమ భూమిని అమ్మి పరిహారం కోసం పడిగాపు లు కాస్తున్నారు. వెంకటేశ్వర స్టోన్ క్రషర్ డబ్బులు చెల్లించకుండా కాల యాపన చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంఘానికి చెందిన భూమిని లీజుకు తీసుకొని క్రషర్ నిర్వహించాడు. ఇందులో భాగంగా కొద్ది రోజులకు అట్టి భూమిని కొనుగోలు చేసుకుంటే బాగుంటుం దని ఆలోచనకు వచ్చి.. కురుమ సంఘం సభ్యుల దగ్గర కొనుగోలు చేయడానికి ఒప్పందం కూర్చున్నాడు. కొంత పేమెంట్ చేసిన తర్వాత మిగతా పేమెంట్ చేయకుండా అట్టి భూమిని స్వాధీనం చేసుకొని యధావిధిగా క్రషర్ నడిపిస్తూ ముందు కొనసాగుతున్నాడు. డబ్బులు చెల్లించమని సంఘం సభ్యులు అడిగితే దాటవేస్తూ వీరిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. తప్పని పరిస్థితుల్లో సంఘం సభ్యులు క్రషర్ ముందు నిరసన తెలుపుతున్నారు. అమ్మ కుమారస్వామి, అమ్మ భాస్కర్, అన్న ఐలుకోమురు, కోరే నవీన్, ఐత రజినీకాంత్ పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు దిశా నిర్దేశం చేసిన తహసిల్దార్ నాగరాజు



**నరసింహుల పేట ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
శనివారం మండలంలో ని రేషన్ షాప్ డీలర్ల సమావేశం నిర్వహించి విధివిధానాలను తెలియజేసిన తాసిల్దార్ చప్పిడి నాగరాజు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తెల్ల రేషన్ కార్డుదారులకు నిర్ణీత సమయంలో రేషన్ ఇవ్వవలెను ఇతర వస్తువులు అమ్మకూడదు ప్రతి నెలా మొదటి తేదీ నుండి 20 వ తేది వరకు విధిగా షాపలు ఓపెన్ చేసి ఉంచాలి. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మరియు ఎవరైనా కార్డు లోని మెంబర్ చనిపోతే తాసిల్దార్ కార్యాలయంలో తెలియచేయాలని రేషన్ డీలర్లకు తెలియజేయడం జరిగింది డిటి, ఆర్ ఐ మరియు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.


## ఉపాది పనులను పరిశీలించిన డిఆర్డిఓ



**హసన్ పర్తి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండలం పరధిలోని అర్వపెల్లి, సిద్దాపూర్ గ్రామాలను శనివారం హన్మకొండ జిల్లా డిఆర్డిఓ మేన శ్రీను ఆకస్మికంగా సందర్శించారు. ఈ మేరకు ఆ గ్రామాల్లో చేపట్టి అమలు పర్చుతున్న ఎల్డిపి పనులు పరిశీలించారు. ఉపాది హమీ పథకంలో చేపట్టిన పనుల్లో కూలీల భాగస్వామ్యాన్ని పెంచెందుకు కృషి చేసినప్పుడే లక్ష్యాన్ని చేరుకుంటామని మేన శ్రీను సూచించారు. అనంతరం నర్సరీలు, పశువుల షెడ్డు పనులను తనిఖీ చేశారు. నర్సరీ లో మొక్కల పెంపకాన్ని లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. గ్రామాల్లో అమలువుతున్న ఉపాది హమీ పనుల తీరును పరిశీలించిన మేన శ్రీను సంతృప్తిని వ్యక్తం చేస్తూ సిబ్బందిని అభినంధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఏపీవో విజయలక్ష్మి, ఈసీ రామచంద్ర,టిఎ పంచాయతీ కార్యదర్శులు యాదగిరి తబుస ఫీల్డ్ అసిస్టెంట్లు సునీత, సరిత ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అంటే కెసిఆర్ కు ఎందుకు భయం

**- టిడిపి మండల అధ్యక్షులు గజ్వేల్లి వెంకన్న**



**పాలకుర్తి ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అంటే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు ఎందుకు అంత భయం అని టిడిపి మండల అధ్యక్షులు గజ్వేల్లి వెంకన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో గజ్వేల్లి వెంకన్న మాట్లాడుతూ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల పాలనలో స్వాప్రయో జనాల కోసం తన కుటుంబానికి దోచి దాచి పెట్టుకొని రాష్ట్రాన్ని దివాలా తీయించిన కెసిఆర్ కాదా అని విమర్శించారు. ఎన్డీఏ ఓటమి రూపంలో అడుగు పెట్టాలని చేస్తున్నాడంటూ మాట్లాడడం కెసిఆర్ దిగజారుడు విధానానికి నిదర్శనంని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విజన్ 2020 ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి విజన్ 2047 తో అభివృద్ధి చేస్తున్నాడని, వారిని విమర్శించే స్థాయి కేసీఆర్ కు బిఆర్ఎస్ నాయకులకు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ నాయకులు గణపురం ఎల్లయ్య, టిఎన్ ఎస్ ఎఫ్ నాయకులు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి దివ్యౌషదం తెల్లకల్లు

**- ప్రకృతిసిద్దంగా లభించే కల్లునే సేవించాలి**
**- కులవృత్తులను ప్రోత్స హించాలన్నదే మా లక్ష్యం**
**- ఇంగ్లీస్ మందులు ఆరోగ్యానికి హనికరమే**
**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మహాముత్తారం, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
తెలంగాణలో సురాపానకంగా బావించే తెల్లకల్లు ఆరోగ్యానికి దివ్య ఔషధంగా పని చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు. శనివారం ఉదయం మహాముత్తారం మండలం సింగారం గ్రామంలోని తాటివనంలో ఆయన తాటికల్లు సేవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సిద్దంగా లభించే తెల్లకల్లును ప్రతి ఒక్కరు సేవించడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. తెల్లకల్లును డాక్టర్లు, శాస్త్రవేత్తలు సైతం చెబుతుంటారని, అనేక వ్యాధులకు ఔషధంగా పనిచేస్తుందని ఆయన వివరించారు. ప్రతి రోజు గౌడలు ఉదయం, సాయంత్రం తాటి చెట్లు ఎక్కి తాటి కల్లు తీసి మన ఆరోగ్యం కోసం కష్టపడుతుంటారని ఆయన కొనియాడారు. కులవృత్తులను ప్రోత్సహించాలన్నదే తన లక్ష్యమని, గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సైతం తెల్లకల్లు సేవించి కల్లు ప్రత్యేకతను చాటానని, ఈనాడు మళ్లీ మంథని కేంద్రానికి 75కిలో మీటర్ల దూరంలో ఉన్న సింగారం వచ్చి ఇక్కడి నుంచి కల్లు విశిష్టతను చెప్పడం జరుగుతుందన్నారు. ఇంగ్లీష్ మందులైన రమ్ము, బ్రాండీ, విస్కీ, బీర్‌లాంటివి సేవిస్తే ఆరోగ్యం చెడిపోతుందని, ఆ బాటిల్స్‌పైనే ఆరోగ్యానికి హనికరం అని రాసి ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. సింగారం గ్రామంలో ఆరువై పాల్లు ఉన్నాయంటే ఇక్కడ ఎక్కువ శాతం గౌడలు ఉంటారన్నారు. ప్రకృతి సిద్దంగా లభించే తెల్లకల్లును ప్రతి ఒక్కరు సేవించి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

# వర్కింగ్ జర్నలిస్టులంతా టిఎస్ జేయులో సభ్యత్వం నమోదు చేసుకోవాలి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ములుగు జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు,ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్ కుమార్ లు కలిసి ఆ యూనియన్ సభ్యత్వ నమోదు కార్ర్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ ..జర్నలిస్టుల సమస్యల పట్ల ఏ యూనియన్లు ఏనాడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి సభ్యునికి రూ. 5 లక్షల ప్రమాదభీమా రాష్ట్రమంతా అమలు చేస్తున్నామని తెలిపారు. ములుగు జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు మాట్లాడుతూ.. టిఎస్ జేయు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిజర్నలిస్టు ఉపయోగించుకోవాలని, ములుగు జిల్లాలోని జర్నలిస్టులు సభ్యత్వం తీసుకొవాలని కోరారు. దీని వల్ల కలిగే ప్రయోజనాలను సభ్యులకు వివరించారు. అదేవిధంగా విలేకరులంతా కలిసి ఐకమత్యంగా పోరాడాలనేదే టిఎస్ జేయు యూనియన్ యొక్క లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు పడమటింటి నగేష్,కోశాధికారి పొన్నాల స్వామి,ఉపాధ్యక్షులు ఏ. నరేష్, హరినాథం, కునూరు మహేందర్,కిరణ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ తిప్పనపల్లి రాజు, కే. రాజు,సభ్యులు కె.అనిల్ కుమార్,ఎం.సంపత్,కోటి లింగాచారి ,సాంబరాజు,కె. రవి,గంద్రత్ విజయాకర్, రమేష్,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పై బురద చల్లడం అన్యాయం



**- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి**

**గణపురం ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ నాయకుల కుయుక్తులను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉంటున్నారని హత్యతో సంబంధంలేని వ్యక్తులను అపాధించేలా కాంగ్రెస్ నాయకులు కుట్ర పన్నుతున్నారు. హత్య విషయంలో రాజకీయం చేయడం మంచిది కాదని, హత్య కు భూ వివాదాలు కారణమని స్థానిక ప్రజలు, పోలిసులు చెప్పున్నప్పటికి, కావాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు,మాజీ మంత్రి హరీష్ రావు,మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు మీ పార్టీలో అంతర్గత స్వేచతో కొట్లాడుకునే మీరు ప్రజలను పక్కదారి పట్టించేందుకు చిల్లర మాటలు మానేయాలని అన్నాను. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిపై ఇంకొకసారి నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఎవరి చరిత్ర ఏమిటో ప్రజలకు తెలుసని, ప్రభుత్వంలో ఉన్నది మీరే కదా దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. మీ అసమర్థ పాలనను కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్ పై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీ పై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకొని, ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎస్పిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, కార్యదర్శి పేరాల దేవేందర్ రావు కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి,మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి శంకరయ్య, సీనియర్ నాయకులు జానయ్య, బొట్ల స్వామి, మార్త సుధాకర్, యూత్ నాయకులు గాజర్ల చింటూ ,సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గంధం సుధాకర్, ధర్మరావుపేట గ్రామ కమిటీ ప్రెసిడెంట్ ఆకుల రాజకుమార్, ఓదెలు సాయి, చక్రి, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు..

## యూరియా కొరతలేదు. రైతులు అధైర్యపడొద్దు

**- తొర్రూరు వ్యవసాయ అధికారి భాస్కర్**



**తొర్రూరు, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):**
మండలంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందవద్దని తొర్రూరు వ్యవసాయ అధికారి ఎ.భాస్కర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన మేర యూరియాను అందిస్తామని, ఏ ఒక్క రైతు ఆందోళన చెందవద్దని,రబీ సీజన్ లో మండలంలో 3400 పైచిలుకు మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించడం జరిగిందన్నారు. ప్రతిరోజు 60 నుంచి 80 టన్నుల యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులు ఎటువంటి భయాందోళనకు గురికావా ల్సిన అవసరం లేదన్నారు. రైతులకు అవసరం మేర యూరియా ప్రతిరోజు అందిస్తామని తెలిపారు. రైతులు యూరి యా గురించి అధైర్య పడవదని తెలిపారు. 12

# డబ్బా పాలు తాగిన ఇద్దరు కవల పిల్లల మృతి

**- పాలు పట్టిన కొద్దిసేపటికే నిద్రలోనే ఇద్దరు 4 నెలల కవలల మృతి**

**గణపురం ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** ఫిబ్రవరి 22డబ్బా పాలు సేవించి ఇద్దరు కవలలు మృతి చెందిన సంఘటన మండలంలోని గొల్లపల్లిలో చోటుచేసుకుంది పూర్తి వివరాల్లోకి వెళితే గొల్లపల్లి గ్రామానికి చెందిన మర్రి లాస్య అశోక్ దంపతుల 4 నెలల కవలలు ఒకరు బాబు ఒకరు పాప జన్మించారు. తల్లి లాస్య కు సరిపడా పాలు లేకపోవడంతో పుట్టినప్పటి నుండి డబ్బా పాలు కొనుగోలు చేసి చిన్నారులకు పట్టిస్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం గణపురం మండల కేంద్రంలోని మెడికల్ షాపులో ఓ కంపెనీకి చెందిన పాల పౌడర్ డబ్బా లాస్య కుటుంబ సభ్యులకు కొనుగోలు చేశారు. శనివారం ఉదయం 8 గంటలకు ఒకసారి,10 గంటలకు మరోసారి కవల పిల్లలకు పాలు పట్టించి పడుకోబెట్టారు. మధ్యాహ్నం సమయంలో ఇద్దరు చిన్నారుల్లో ఇలాంటి కదలిక కనిపించకపోవడంతో తల్లి లాస్య ఆందోళన చెంది వారిని అటు ఇటు కదిలించిన ఎలాంటి స్పందన స్పర్శ లేకపోవడంతో పాటు ముక్కు నుండి ఇద్దరు చిన్నారులకు పాలనురుగు కారుతూ కనిపించింది. దీంతో హుటాహుటినా స్థానిక ఆర్ఎంపీ వద్దకు చిన్నారులను తరలించారు పరిస్థితి విషమంగా ఉందని, ఆస్పత్రికి వెళ్లాలని సూచించగా.. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పౌడర్ పాలు తాగడం వల్లే పిల్లలు మృతి చెందినట్లు తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న బిడ్డలు కనుల ముందే విగతజీవులుగా మారడంతో



తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చిన్నారుల మృతి విషయమై గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గొల్లపల్లి చేరుకుని చిన్నారులకు పట్టించిన పాల డబ్బాను మిగిలి ఉన్న పాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. చిన్నారుల మృతి తో గొల్లపల్లిలో విశాద చాయలు అలుముకున్నాయి. పోలీసుల దర్యాప్తులో చిన్నారుల మృతికి కారణాలు తెలిసే అవకాశం ఉంది.

# పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి



**మంగపేట, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి ):** మంగపేట మండల కేంద్రంలో టీచర్ ఏమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాజుపేట జడ్పి హెచ్ ఎస్ బ్రాహ్మణపల్లి హై స్కూల్లో ఉపాధ్యాయులని కలసి నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి టీచర్ ఏ మ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షులు రావుల జానకిరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రామిడీ సురేష్ పటేల్, బట్ట రాములు, బట్ట బాబురావు, గుండారపు రోహిత్ కుమార్ , కార్యదర్శులు నిడదవోలు శ్రీనివాస్, బొల్లికొండ సాంబయ్య, బీజేవైఎం ప్రచార కార్యదర్శి ఈర్ల మధుసూదన్, బూత్ అధ్యక్షులు, మూతి రవి,ఇస్లావత్ శివకుమార్ ,మినుగు తిరుపతి,ఎంబటి నవీన్ , ఎర్రావుల నరసమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లు - చావ రవి



**నర్సంపేట ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని రాష్ట్ర అధ్యక్షులు చావ రవి కోరారు. నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని, అప్పుడు ఓటర్ ఓడిపోతారని అన్నారు. నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైందని, వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులువచ్చాయని అన్నారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధినిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని,ముఖ్య మంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసంనాలుగున్నర కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. శనివారం నాడు వరంగల్ జిల్లాలోని పలు పాఠశాలలను ఛావ రవి సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడారు. అనంతరం నర్సంపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురుకులాలు, కెజిబివిల్లో అమలు జరగడం లేదన్నారు. రెండేళ్ళుగా ఉపాధ్యాయుల సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రీయింబర్స్ మెంట్, జిపిఎఫ్, జిఎల్ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ ఇ-కుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని, రిటైరైన ఉద్యోగుల గ్రాట్యుటీ, కమ్యుటేషన్ తదతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వీసు నిబంధనలు రూపొందించి డిఈఓ, డిప్యూటీ ఇఒ, ఎంఈఒ, డైట్, బిఈడి కళాశాల అధ్యాపకుల పదోన్నతులు చేపట్టాలని, గురుకులాల పనివేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని, కెజిబివి ఉద్యోగులకు పేస్కేలు ఇవ్వాలని, కేర్ టేకర్లను నియమించాలని, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సి సుజన్ ప్రసాద్, గుండు కరుణాకర్,. రమేష్, రావుఫ్, రాజిరెడ్డి,రాంబాబు, శ్రీకాంత్మహేశ్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంగెం మండలంలో డాక్టర్ పగడాల కాళిప్రసాద్ జన్మదిన వేడుకలు



**సంగెం,పిబ్రవరి22(ప్రజాజ్యోతి):** ఎన్నో ఏళ్లుగా వైద్య సేవలు అందిస్తూ,వరంగల్ జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ,మొన్నటి ఎన్నికలలో పరకాల నియోజకవర్గం నుండి కొద్ది ఓట్లతో వెనక్కి తగ్గిన అపార భగీరథుడు గార్డియన్ ఆసుపత్రిని స్థాపించి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న,భారతీయ జనతా పార్టీ పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళి ప్రసాద్ జన్మదిన వేడుకలు సంగెం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి(సి.ఎం),ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలొ మాజీ ఎంపిటిసి దేశినేని యాదగిరి రావు,మైనారిటీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఎండి రహమతుల్లా,మాజీ మండల అధ్యక్షులు నరహరి సమ్మిరెడ్డి,మండల నాయకులు పైండ్ల శ్యామ్,బూత్ అధ్యక్షులు రొట్టె రాంబాబు,దాసరి నరేష్,ఓదెల శంకర్,పవన్ సాయి,పోలబోయిన పైడి,నాళం శేఖర్,రజనీకాంత్,భోగ కోటేశ్వర్,అబ్బరబోయి న ప్రభాకర్ గాంధీనగర్ రాంబాబు,బోనాల రాజు,లాదెళ్ల రమణ,జక్క చేరాలు,అరుణ బాష్పాక అశోక్,సంతోష్,గుగులోత్ అనిల్ పాల్గొన్నారు19

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ టి.పి.సి.సి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి. ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపర్తి మండలం,బందనపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,గుగులోత్ రజిత-కిషన్ నాయకుల కుమారుడు అరుణ్ కుమార్-శిరీషల వివాహ వేడుకలో పాల్గొని,నూతన వధువు వరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసినమాజీ టీ.పీ.సీ.సీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,మండల ముఖ్య నాయకులు ఉల్లంగుల నర్సయ్య,రెంటల గోవర్ధన్ రెడ్డి,ఎండి నయీమ్,మునావత్ మోహన్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షుడు బాసాటీ కిషన్ రావు, మాజీ సర్పంచ్ లికోడగాని ఉమా- యాదగిరి,దేదావత్ రామా నాయక్ మాజీ సర్పంచ్ భూక్య లక్య,కందుకూరి కృష్ణ, కుసుంబాచారి,కౌడాగాని రమేష్ లెక్కబాబు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బూట్లు సాక్సులు పంపిణీ

**నెక్కొండ ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెక్కొండ నందు ఈరోజు పాఠశాలలో చదువుతున్న 80 మంది విద్యార్థులకు నెక్కొండ ప్రాంత వాస్తవ్యులు చల్ల రఘోత్తంరెడ్డి బూట్లు మరియు సాక్సులు ఉచితంగా తమ సొంత నిధులను వెచ్చించి పంపిణీ చేయడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంఈఓ రత్నమాల పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద మధ్యతరగతి విద్యార్థులకు యిటువంటి సౌకర్యాలను రఘోత్తంరెడ్డి గారు కల్పించడం అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలుమిగతా వారికి స్ఫూర్తిదాయకంగా ఉంటాయన్నారు చాలామంది డబ్బులు కూడా పెట్టి పొదుపు చేయాలను కుంటారు కానీ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఖర్చు పెట్టడం సహజంగా కొంతమందికే సాధ్యమని కొని ఆడారు ఇలాంటి కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నందున తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాలలో తమ




పిల్లలను చేర్పించే విధంగా కృషి చేయాలని అన్నారు అన్ని పాఠశాలల కంటే నెక్కొండ ప్రాథమిక పాఠశాల ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రంగారావు మాట్లాడుతూ డబ్బుతో పాటు సమాజసేవ కార్యక్రమాలు నిర్వహించేవారు కొంతమంది మాత్రమే ఉంటారని వారిని ఆదర్శంగా తీసుకొని పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో గోరంట్ల వెంకట నారాయణ వీరస్వామి చెన్నకేశవులు, కమలాకర్ రెడ్డి అల్లి యాదగిరి కృష్ణారావు సారంగపాణి పాఠశాల ఉపాధ్యాయులు బిక్షపతి భారతి మాలతి భద్రు రాజేందర్ కుమార్ ఐలయ్య వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు.



**రాయపర్తి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు నివారం రాయపర్తి మండలం కొండూరు గ్రామంలోతాజా మాజీ ఎంపీటీసీ చిర్ర ఉపేంద్ర చిన్న కుమారుడు చిర్ర నితిన్ మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించినరాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లిపూస మధు, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగారెడ్డి, మండల పార్టీ నాయకులు గజవెల్లి ప్రసాద్, గబ్బేట కొమురయ్య, కొమ్ము రాజు, నేరెళ్ల రాములు తదితరులు పాల్గొన్నారు. 5

## ప్రెస్ క్లబ్ అధ్యక్షునికి సన్మానం

**- కాలేజీలో వీడ్కోలు సమావేశం విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి ప్రిన్సిపాల్ శ్రీదేవి**



**చిట్యాలఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్స్ బృందం ఆధ్వర్యంలో చిట్యాల ప్రెస్ క్లబ్ నూతనంగా ఎన్నికైన కాత్రేవుల ఐలన్న కు ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరికి వీడ్కోలు తప్పదని విద్యార్థులందరూ ఉన్నత చదువులు చదువుకొని తల్లిదండ్రులకు కళాశాలకు గుర్తింపు తేవాలని ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, నిర్మలా దేవి, క్యా తం రమేష్ ,లెక్చరర్ బృందం విద్యార్థిని విద్యార్థులందరు పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు మిర్చిరైతులను ఆదుకోవాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు**



**వెంకటాపురం,ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని శనివారం సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడితో కలిసి మండలంలోని వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత సంవత్సరం ఇదే నెలలో గుంటూరు,వరంగల్ మిర్చి మార్కెట్లలో కింటా మిర్చి ధర 25 వేల నుండి 30వేలు ధర పలకడంతో రైతుల కళ్ళల్లో ఆనందాన్ని చూసామని అన్నారు. అదే మార్కెట్లో ఈ సంవత్సరం 9 నుండి 12 వేలకు ధరకు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. పెట్టుబడులు అధికమై దిగుబడి అంతంత మాత్రమే ఉండడంతో రైతు పెట్టిన పెట్టుబడి ఖర్చులు రాని పరిస్థితి ఉండడంతో ఆవేదన చెందుతున్నారని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి అన్నదాతలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రైతులకు న్యాయం జరగకపోతే జిల్లా వ్యాప్తంగా రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం రామకృష్ణ,శ్యామల సుబ్బారావు,గారపు వెంకటేశ్వర్లు, సండ్రగొండ నాగేష్,గగ్గూరి రవి,బోట నాగేష్,శ్రీను,తదితర రైతులు పాల్గొన్నారు.

# దర్గా తలనీలాలు మాయం.. చేసింది ఎంతమంది..?

**- విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారా..?**
**- అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గినట్టేనా..?**
**- అక్రమార్కుల పేర్లు బయట పెడతారా..?**
**- గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో స్పందించిన వరంగల్ జిల్లా కలెక్టర్**
**- లక్షల రూపాయలు దండుకున్న వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని..**
**- రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వ డిమాండ్**








**పర్వతగిరి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ యాకూబ్ షావలి బాబా దర్గాలో భక్తులు సమర్పించిన తలనీలాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి టెండర్ లేకుండా అమ్ముకున్న, కొన్న వాళ్ళని గుర్తించి జిల్లా అధికారులు కేసు నమోదు చేసి వెంటనే వాళ్ళని అరెస్ట్ చేయవలసిందిగా రెవల్యూ షనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వ డిమాండ్ చేశారు. అన్నారం షరీఫ్ దర్గాలో తలనీలాలు మాయం చేసి దాదాపు 60 లక్షల రూపాయలు దండుకున్న వారిని గుర్తించి వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో స్పందించిన వరంగల్ జిల్లా కలెక్టర్ వెంటనే జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి నీ విచారణ అధికారిగా నియమించినప్పటికీ ఇంతవరకు తలనీలాలు అమ్మినవారు కొన్నవారిని గుర్తించకుండా విచారణ పేరుతో కాలయాపన చేసే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేసారు. తలనీలాల కుంభకోణంపై విచారణ చేసినట్లయితే కుంభకోణానికి పాల్ప డి న వారిపై చట్టం ప్రకారం అధికారు లు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధించిన జిల్లా అధికారు లు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తల వగ్గకుండా అక్రమార్కుల పేర్లు బయట పెట్టాలన్నారు. దర్గాలో విధులు నిర్వహిస్తూ దళారులతో చేతులు కలిపి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి, తలనీలాల కుంభకో ణంపై సంబంధిత అధికారులు సమ గ్ర విచారణ జరిపించి అక్రమా లకు పాల్ప డిన వారు ఎంతటి వారైనా చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయకపోతే అన్ని ప్రజాసంఘాల, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అంతే కాకుండా ఇట్టి విషయంపై ప్రజావాణిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని తెలిపాడు.

# యూనియన్ బ్యాంక్ ఏటియం పనిచేసేదెన్నడోమా కష్టాలు తీరేదెప్పుడో..?

**సంగెం,ఫిబ్రవరి22, (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం సంగెం మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తో తమకు ప్రయోజనం లేదని మండలంలోని కుంటపల్లి తిమ్మాపురం సంగెం తిగారాజుపల్లి కొత్తగూడెం గాంధీనగర్ ఎల్గూర్ స్టేషన్ పరిధిలోని తండాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఏటీఎం నుంచి నగదు తీసుకోవాలంటే మండల కేంద్రంలోని ఏటీఎంలకు వెళ్ళవలసిన దుస్థితి నెలకొందన్నారు.సంగెం సెంటర్లో అంబేద్కర్ ఆవరణలో ఏటీఎం ఏర్పాటు చేసి ఏండ్లు గడుస్తున్నా సరిగా పనిచేయడం లేదని,ఒకవేళ పనిచేస్తే అందులో డబ్బులు ఉండటం లేదన్నారు.కానీ,ఇప్పుడు ఆ ఏటీఎం పూర్తిగా మూతపడిందన్నారు

**బ్యాంకులో రోజుల తరబడి నిరీక్షణ...**

సంగెం సెంటర్ మధ్యలో పది గ్రామాలకు కలిపి




యూని యన్ బ్యాంక్ ఒక్కటే ఉంది.ఏటీఎం పనిచేయకపోవడం వల్ల ఈ బ్యాంకు ద్వారా ఉపాధి హామీ డబ్బులు,సీజన్లో వరిధాన్యం డబ్బుల కోసం ప్రజలు బ్యాంకులో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంటుంది. బ్యాంకుకు పెద్ద సంఖ్యలో వినియోగదారులు రావడం తో నగదు కోసం గంటలు తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది.ఏటీఎం సేవలను అందుబాటులోకి తేవాలి..మండల కేంద్రమైన సంగెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఏటీఎం పనిచెయ్యక నెల రోజులు గడుస్తున్న పట్టించుకున్న పాపన పోలేదు .ప్రజలకు ఏటీఎం ద్వారా నగదు తీసుకుందామంటే ఇబ్బందిగా మారింది.నగదు కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.కావున,యూనియన్ బ్యాంక్ మేనేజర్ వెంటనే స్పందించి గతంలో ఏర్పాటు చేసిన ఏటీఎం మిషన్‌లను సరిచేసి వెంటనే సేవలను అందుబాటులోకి తేవాలని మండలంలో ఉన్న ప్రజలు కోరుకుంటున్నారు.

# మరుగుదొడ్ల నిర్మాణాల పట్ల జాప్యం తగదు



**స్టేషన్ ఘన్పూర్ / జనగామ, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి) :**
మరుగుదొడ్ల నిర్మాణాల పట్ల జాప్యం తగదని, మరుగుదొడ్లను వేగవంతంగా చేపట్టి సత్వరమే పూర్తి చేయాలని, నిధులు దుర్వినియోగం అయితే చర్యలు తీసుకుంటామని, మంజూరైన ప్రతి మరుగుదొడ్డిని నిబంధనల మేరకు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లాలోని స్టేషన్ ఘన్పూర్ మండలం నమిలిగొండ గ్రామంలో క్షేత్ర స్థాయిలో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లాలో మంజూరైన ప్రతి మరుగుదొడ్డిని లబ్ధిదా రులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈనెల 28వ తేదీ లోపు నిబంధనకు లోబడి రెండు గుంతలు , వై జంక్షన్ ఛాంబర్, డోరు తో సహా పూర్తిస్థాయిలో నిర్మించుకొని వాడుతున్నట్లు లబ్ధిదారుని ఫోటోతో పాటు బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు , ఉపాధి హామీ జాబ్ కార్డు వివరాల జిరాక్స్ ప్రతులని సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శికి అందజేసి అంతర్జాలంలో అట్టి వివరాలు నమోదు చేయించు కోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే 12,000 ప్రోత్సాహకాన్ని పొందాలని, ఒకవేళ ఈ నెల ఫిబ్రవరి 28 లోపు అట్టి నిర్మాణం పూర్తి చేసుకోలేని పక్షంలో 12 వేల రూపాయల ప్రోత్సాహకాన్ని కోల్పోతారన్నారు. సకాలంలో స్పందించకపోతే లబ్ధిదారుల కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులు వృధా అవుతాయని, భవిష్యత్తులో మరుగుదొడ్లు నిర్మించుకోలేని లబ్ధిదారులకు మళ్ళీ నిధులు మంజూరీ కావని స్పష్టం చేశారు. మరుగుదొడ్డి నిర్మించుకున్న లబ్ధిదారులను కలిసి మాట్లాడారు. మరుగుదొడ్ల వినియోగం కుటుంబ ఆత్మగౌరవాన్ని కాపాడుతుందని ఇది ప్రతి ఇంటికి అవసరం అని అన్నారు. ఎంపిడిఓలు, గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులని ఆదేశిస్తూ ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్ మరుగుదొడ్ల బిల్లులను ఈనెల 28 లోపు నిబంధన మేరకు పూర్తి చేయించి, వివరాలని నమోదు చేయించి, పేమెంట్ కొరకు జిల్లా కేంద్రానికి పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత మిషన్ జిల్లా కోఆర్డినేటర్ కరుణాకర్, అదనపు డీఆర్ డీఓ చంద్రశేఖర్, ఎంపిడివో విజయశ్రీ, ఎంపిఓ నర్సింహారావు , ఎపిఓ ప్రేమయ్య, పంచాయతీ కార్యదర్శులు యేసు మణి, సునీల్ పాల్గొన్నారు.

# తొర్రూరు సమస్యల పరిష్కారానికై దశలవారి పోరాటం

**- తొర్రూరు ఆర్డీవో గణేష్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి**



**తొర్రూరు, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి పాలకులు నిర్లక్ష్యం పై దశల వారి పోరాటాలను ఉధృతం చేస్తామని వామపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం తొర్రూర్ ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. తొర్రూరు ప్రాంత సమస్యల పై వామపక్ష పార్టీల నాయకులు ధర్నాను ఉద్దేశించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూన్నా, సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ మాట్లాడుతూ, తొర్రూరులో మంజూరైన 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పట్టణ కేంద్రంలో నిర్మించాలని, తొర్రూరు పట్టణంలో ప్రైవేటు భూమిని కొనటానికి నిధుల కొరత ఉంటే వామపక్ష పార్టీలు జోల పట్టుకుని నిధులు వసూలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. దీనిలో ప్రజాప్రతినిధులు కూడా పాల్గొనవచ్చని ఆహ్వానించారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటం తో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్న, ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన తోరూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్ టి ఓ, ఫైర్ స్టేషన్, ఇరిగేషన్ ఆఫీస్ తో పాటు మినీ స్టేడియం, బాలికల హై స్కూల్, పాలిటెక్నిక్ కాలేజ్ లు తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అన్నారు. ఆర్డీవోకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మీ డిమాండ్ల ను జిల్లా కలెక్టర్ కు పంపిస్తారని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, సిపిఐ తొర్రూర్ మండల బందు మహేందర్ , సిపిఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్ , వీరన్న, జమ్మల శ్రీను, సోమిరెడ్డి, గుద్దేటి సాయి మల్లు, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య వెంకట్ రెడ్డి, యాకన్న, తిమ్మిడి రవి, ధరావత్ యాకన్న, తాళ్ల వెంకటేశ్వర్లు, జితేందర్ రెడ్డి, వెంకన్న, మహేందర్ మురళి సంతోష్ నందీశ్వర్, సాయిలు, యాకయ్య, లక్ష్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ ఆదేశాలతో అక్రమ ఇసుకపై ఉక్కుపాదం

**- ఎస్ఐ సురేష్**



**నరసింహులపేట ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ అక్రమ ఇసుకపై ఉక్కు పాదం మోపేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కూడా ఇసుకసురులు అంతకంతకు రెచ్చిపోతున్నారు ఈ క్రమంలో నర్సింహులపేట మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లును పట్టుకొని ఎస్సై సురేష్ కేసు నమోదు చేయడం జరిగింది. ఆకేరు వాగు నుండి అక్రమంగా ట్రాక్టర్ ద్వారా ఇసుక తరలిస్తుండగా స్థానిక మండలం పరిధిలోని ఎర్రచక్రుతండాకు చెందిన జాటోతు శ్రీనుకు చెందిన ట్రాక్టర్ ను అలాగే కొమ్ములవంచ శివారు దుబ్బతండాకు చెందిన జాటోతు రాజుకు చెందిన ఇసుక ట్రాక్టర్ ను పడమటిగూడెం లో పట్టుకుని స్టేషన్ కు తరలించినట్లు, అలాగే ఇసుక ట్రాక్టర్లును స్వాధీన పరుచుకొని డ్రైవర్లు, ఓనర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలుపుతూ గ్రామాల్లో అక్రమంగా ఇసుక తరలిస్తే 100నంబరకు సమాచారమందించాలని ఎస్సై కోరారు.

# రేషన్ డీలర్లకు దిశా నిర్దేశం చేసిన తహసిల్దార్ నాగరాజు



**నరసింహుల పేట ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** శనివారం మండలంలో ని రేషన్ షాప్ డీలర్ల సమావేశం నిర్వహించి విధివిధానాలను తెలియజేసిన తాసిల్దార్ చప్పిడి నాగరాజు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తెల్ల రేషన్ కార్డుదారులకు నిర్ణీత సమయంలో రేషన్ ఇవ్వవలెను ఇతర వస్తువులు అమ్మకూడదు ప్రతి నెలా మొదటి తేదీ నుండి 20 వ తేది వరకు విధిగా షాపలు ఓపెన్ చేసి ఉంచాలి. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మరియు ఎవరైనా కార్డు లోని మెంబర్ చనిపోతే తాసిల్దార్ కార్యాలయంలో తెలియచేయాలని రేషన్ డీలర్లకు తెలియజేయడం జరిగింది ఈ సమావేశంలో డిటి, ఆర్ ఐ మరియు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# క్షణికావేశంలో బలవన్మరణం



**వెంకటాపురం, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం మద్యానికి బానిసైనందుకు భార్య మందలించడంతో ఒక వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన వెంకటా పురం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మృతుడి తల్లి చింతం లలిత ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేశారు. ఎస్సై కొప్పుల తిరుపతి రావు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. మండల కేంద్రానికి చెందిన చింతం శ్రీకాంత్(24) అనే వ్యక్తి గత మూడు రోజులుగా పనికి వెళ్లకుండా మద్యం సేవిస్తుండడంతో ఇదే విషయంపై మృతుని భార్య రమ్య మందలించినందుకు శుక్రవారం సాయంత్రం గుర్తుతెలియని పురుగుల మందు సేవించాడు. అతని స్నేహితు డైన పూజారి రవి గమనించి కుటుంబ సభ్యులకు తెలియ పరిచారు. అక్కడి నుండి వెంటనే వెంకటాపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా, పరీక్షించిన వైద్యు లు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు వివరించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.